# కన్ను - పని తీరు

పల్లవి : అందమైన శరీరంలో అతి చక్కనీ అవయవా లున్నవీ
దృశ్య జ్ఞానం పొందే మార్గం
మనకున్న రెండు కళ్ళే తెలుసా ॥అందమైన॥ -

చరణం: మన కంటి లోన కొన్ని ముఖ్య భాగాలున్నాయీ
అందులోన బయటకు కనిపించేదే కనుగుడ్డు ॥మన॥
గోళాకారంగుంటుంది
ముందు వక్రంగుంటుంది ॥గోళాకారం॥
రక్షణగా కార్నియా పొరనే కలిగుంటుంది ॥అందమైన॥

చరణం: కనుగుడ్డు వెనుక నేత్రోదక ద్రవమే ఉంటుంది
ఆ ద్రవము వెనుక కంటి కటకం అమరి ఉంటుంది ॥కనుగుడ్డు॥
మధ్యన ఐరిస్ ఉంటుంది
దాని రంధ్రమే కనుపాప ॥మధ్యన॥
కంటిలో రంగు గల ప్రాంత మే ఐరిస్ ॥అందమైన॥

చరణం: కనుపాప మీద పడిన కాంతి లోపలికెళుతుంది
లోపలికెళ్ళే కాంతిని ఐరిస్ చక్కగ కంట్రోల్ చేస్తుంది ॥కనుపాప॥
చీకటి ఉంటే కనుపాప
పెద్దగ మారిపోతుంది ॥చీకటి॥
కనుపాప చిన్నగ అవుతుందీ ఎక్కువ వెలుతురులో ॥అందమైన॥

చరణం: కంటి కటకం వెంట సిలియరి కండరాలుంటాయి
కటకపు వక్రత వ్యాసార్థాన్ని సర్దుబాటు చేస్తాయి ॥కంటి॥
వస్తువు దగ్గరగా ఉన్నా
లేక దూరంగా ఉన్నా ॥వస్తువు॥
రెటీనా మీదనే ఏర్పడును ప్రతిబింబం ॥అందమైన॥

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

IGNITE PHYSICS * THINK BETTER * ignitephysics.weebly.com